# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 26 | పేజీలు: 5 | వెల: రూ.4/- | గురువారం 18 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కొత్త పార్టీని ప్రకటించిన తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)

తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా పరిచయం చేశారు. పార్టీ జెండాను రెండు రంగులతో రూపొందించారు. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. జెండా మధ్యలో కార్మిక చక్రాన్ని, దాని నుంచి పైకి లేస్తున్నట్లుగా పిడికిలి బిగించిన మానవుడి చేతిని చిహ్నంగా పొందుపరిచారు. ఈ చిహ్నానికి ఇరువైపులా రెండు ఆలీవ్ ఆకులను చేర్చారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని ముద్రించారు.



# తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ

### అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు

### తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

## నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే.. ఇప్పుడు ప్రజాపాలన

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు.



# స్కూల్ బస్సులపై కొరడా

## మొత్తం 21 కేసులు నమోదు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)జిల్లాలో ఫిట్‌నెస్‌లేని ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఆర్టీఏ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు. డీటీఓ టి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం గద్వాల, అలంపూర్ లో పెద్ద ఎత్తున వాహన తనిఖీలు జరిపారు. పన్నులు చెల్లించని, ఫిట్‌నెస్ లేని, ఓవర్‌లోడ్ ఉన్న వాహనాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 21 స్కూల్ బస్సుల పై కేసులు నమోదు చేశారు. జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్‌నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని డీటిఓ వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ఏఎంవీఐలు రాములు నాయక్, సైదా, స్పెషల్ విజిలెన్స్ తదితరులు పాల్గొన్నారు.



# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో పోస్టింగ్‌లకు డిమాండ్ ఫుల్

### హైటెక్ ప్రాంతంలో పోస్టింగ్ కోసం కోట్లు వెచ్చిస్తున్న అధికాలు.

### అధికారులే కాంట్రాక్టరు బినామీ లతో పనులు.

### అనిశా కేసులలో సింహా బాగం డిస్కం అధికాలపైనే.

### అధికారులు కాంట్రాక్టర్లే ఒకరిపై ఒక్కరు అనిశాకు పిర్యాదులు



శేరిలింగంపల్లి. సెప్టెంబర్, (నమస్తే ఉదయం)ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టి ఆనిశా అధికారులకు చిక్కిన అంబేద్కర్ అరెస్టు తో మరోమారు సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో పోస్టింగ్ లపై వాడివేడిగా చర్చ జరుగుతుంది. అధిక ఆదాయం కోసం అధికారులు ఏవిధంగా ఒకరిపై మారోకరు చేసుకుంటున్న పిర్యాదు ఉద్యోగాలు చర్చించుకుంటున్నారు. అంబేద్కర్ పైకూడ అదే సదరన్ సంస్థలో పని చేస్తున్న ఓ అధికారి పిర్యాదతోనే అనిశా అధికారులు కంప్లీట్ లో ఇచ్చిన సమాచారం పై విచారణ చేసిన తరువాత సోదాలు చేసినట్లు తెలిసింది. దీంతో మారో సారి పోస్టింగ్ లు పిర్యాదు లపై ఆశక్తిరమైన చర్చ జరుగుతుంది. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లో పోస్టింగ్ లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ పోస్టింగ్ కోసం డీఈ నుండి కింది స్థాయి షిఫ్ట్ ఆపరేటర్ వరకు డబ్బు తోపాటు రాజకీయ పలుకు బడి ఉండాల్సిందే. ఈ ప్రాంతంలో చిన్న చితక ఐటి సంస్థలు కమర్షియల్ భవనాలు హాస్టళ్లు. హాస్పిటల్స్ ఉండడంతో పాటు అనేకమైన కొత్త సంస్థలు విపరీతంగా ఉన్నాయి. అది ఇలైన భవనానికి ట్రాన్స్ ఫారం మీటరో అవసరం ఉంటుంది. కమర్షియల్ రెసిడెన్సియల్, హాస్టల్ భవనాలకి విద్యుత్ కనెక్షన్ లకు ఈప్రాంతంలో విపరీతమైన డిమాండ్ ఉంది. చిన్న చితక కనెక్షన్ గాని ట్రాన్స్ఫుర్ కనెక్షన్ కోసం ఐదు నుండి పది లక్షలు ఖర్చు చేయాలి ఉంటుంది. పెద్ద పెద్ద భవనాలు సంస్థలకు విద్యుత్ కనెక్షన్ జారీ కావాలంటే పెద్ద ఎత్తున ముడుపులు చెల్లించాల్సి ఉంటుంది. ఎవరైన సర్వీస్ కావాలని దరఖాస్తు చేసుకుంటే సమీపంలోని ఉప కేంద్రం నుంచి సర్వీస్ ఇవ్వడాని లోడ్ సరిపోదని చాకు చూపుతున్నారు. దూరం నుండి లైన్ వేసుకోవాలని ఎస్టిమేషన్ కోట్లలోనే వ్యయం అవుతుందని చెప్పి బేరసారాలు సాగించి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకోసమే హైటెక్ సిటీ ప్రాంతంలో పోస్టింగ్ కు విపరితమైన డిమాండ్ ఉంది. విద్యుత్ కనెక్షన్ కాంట్రాక్టు పనులు కూడా అధికారులు తమ బినామీలతో చేయించి రెండు చేతులా సంపాదిస్తున్నారు. విపరీథమైన ఆదాయం ఉండడంతో ప్రాంతంలో పోస్టింగ్ కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారు.

#### కోర్టు కేసులుంటే ఎక్కువ డబ్బులు

కోర్టు కేసులున్న స్థలం నిర్మించిన భవనాలకు రెట్టింపు డబ్బులు తీసుకొని విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నట్లు ప్రచారం బాగా జరుగుతుంది. ఎదో కుంటి సాకు చూపించి అధిక మొత్తం డబ్బులు వసూలు చేస్తున్నాట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారుడు న్యూ కనెక్షన్ పొందాలంటే లైన్ మెన్ నుండి డీఈ వరకు లంచం ఇవ్వాల్సిందే. ఎవరి చేయ్యి తడపకున్నా ఫైల్ ముందుకు జరగదు. ఇంత సులువుగా డబ్బులు సంపాదించడం వలన ఒకరంటే మరోకరికి పడదు. కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలంచుకుంటారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ లో అనిశా కేసులలో ఎక్కువ శాతం సదరు సంస్థలకు చెందిన వారు ఒకరిపై మరోకరు పిర్యాదు చేసుకున్నవే కావడం గమన్హరం. మూడు నెలల క్రితం గచ్చిబౌలి ఏడీఈ రాముని తనకు పనులు ఇవ్వడం లేదని కోపంతో ఓ కాంట్రాక్టర్ అనిశా అధికారులకు పిర్యాదు చేసి పట్టించాడు. మియాపూర్ ఏడీఈ మల్లేష్, కొండాపూర్ ఏడీఈ శ్యామ్ మనోహర్ లాంటి అధికారులు అందరు కాంట్రాక్టర్లే అనిశా కంప్లీట్ చేసి పట్టించడం జరిగింది. మాదాపూర్ లోని అయ్యప్ప సోసైటీ కాలనీలో ఏలాంటి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వొద్దని కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను బేఖారు చేస్తు ట్రాన్స్ఫురాలు మంజురు చేస్తున్నారు. ఇక్కడ ట్రాన్స్ఫురం పొందాలంటే లక్షలలో డబ్బులు ఖర్చు చేయాల్సిందే గత వారం విజిలెన్స్ అధికారులు గుట్టు చెప్పుడు కాకుండా చేసిన విచారణలో అధికారులు అవకతవకలు బయటపడినట్లు తెలిసింది. ఇలాంటి విచారణలు అడప దడప జరిగిన అవికూడా ఆమ్యామ్యాల కోసమేనని సదరన్ ఉద్యోగులే చెవులు కోరుకుంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అవినీతి అధికాలపై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు



మధుబన్ కాలనీలో పాండు ఆధ్వర్యంలో జరిగిన రక్త దాన శిబిరంలో రక్త దానం చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, సెప్టెంబరు 17 (నమస్తే ఉదయం): ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ మైలార్ దేవుపల్లి డివిజన్ 1, 2 అధ్యక్షులు జి.పాండు, సూరెడ్డి వినయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. డివిజన్ 1, అధ్వర్యంలో మదుభన్ కాలనీలో రక్తదాన శిభిరం జరుగగా అక్కడ మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. డివిజన్ 2 ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తాలో రక్తదాన శిబిరం నిర్వహించగా అక్కడ బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ పాల్గొన్నారు. రక్తదాన శిభిరాలలో నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాటేదాన్ లో సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రక్త దాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణు గోపాల్

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాలపై సమీక్ష సమావేశం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను జోగులాంబ సన్నిధిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో దసరా శరన్నవరాత్రి - 2025 మహోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా ఘనంగా నిర్వహించాలన్నారు. దైవదర్శనానికి వచ్చే విఐపి ల ప్రోటోకాల్ విషయంలో సమస్యలు రాకుండా పూర్తి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వేడుకలకు వచ్చే భక్తులకు త్రాగు నీటిని మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ఏర్పాట్లు



చేయాలన్నారు. ప్రసాద్ స్కీం భవనంలో నీటి కొరత తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టి దేవాలయ ప్రాంగణాన్ని, ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మునిసిపల్ అధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్ నుండి అలంపూర్ వరకు అవసరం మేరకు బస్సులను పెంచాలని, అలంపూర్ నుండి దేవస్థానం వరకు లోకల్ ట్రిప్పులు పెంచాలని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఎస్ డి ఆర్ ఎఫ్, ఫైర్ సేఫ్టీ వారు పూర్తిగా అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, వాహనాల రద్దీని నియంత్రించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయాలలో వైద్య సేవలు అందించే విధంగా మెడికల్ క్యాంపు, ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా నిరంతర విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు, దేవాలయ శాఖ ఈఓ దీప్తి, మిషన్ భగీరథ ఏంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, పరమేశ్వరి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, వైద్య, ఫైర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ శాంతినగర్‌లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న భక్తులు


విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొని ప్రసంగిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాల లో పాల్గొన్న శాసనమండలి మాజీ చైర్మన్ కే స్వామి గౌడ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్17(నమస్తే ఉదయం) : విశ్వ సృష్టికర్తగా బావించి పూజించే శ్రీ విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాలను రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ శాంతినగర్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం ఆవరణలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం అధ్వర్యంలో సభ్యులు యజ్ఞ మహోత్సవాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విరాట్ రామక్రిష్ణ అచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు పూజలు ప్రారంభం కాగా శాసనమండలి మాజీ చైర్మన్ కె. స్వామీగౌడ్ మొదటగా పూజలకుహాజరై జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు. యజాలు నిర్వహించారు. ఆనంతరం మహా ప్రసాదవితరణ (అన్నదానం) జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు విశ్వకర్మ సభ్యులు వివిధ బస్తీలలోమంగళహారతులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ యజ్ఞ మహోత్సవాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గంఇంచార్జీ పి.కార్తీకరెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానున్ని పూజించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పులిగిల్ల రంగాచారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య చారి, సదానందం చారి, దేవాలయ వ్యవస్థాపకులు, రంగారెడ్డి జిల్లా విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, రాచులూరు గ్రామ మాజీ సర్పం చ్ పులిగిల్ల శ్రీనివాసచారి, కోశాధికారి పి.జ్ఞానేశ్వర చారి, ప్రధాన కార్యదర్శి కాసోజు మాదవాచారి, రాంపల్లి రవీంద్రాచారి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షులు వద్ద ఆంజనేయులు చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ యన్నోజు మహేశ్ చారి, కోశాధికారి కె. సంతోషాచారి, ప్రధాన కార్యదర్శి దిలీప్ చారి లు పాల్గొన్నారు.

### రూ.90వేలు పలికిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని లడ్డు

శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని చేతిలో పూజలు అందుకున్న లడ్డును రూ.90వేలకు భక్తుడు పులిగిల్ల రమేష్ చారి సొంతం చేసుకున్నారు.


పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి


విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవాలలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి తదితరులు


వేలం పాటలో లడ్డు దక్కించుకున్న పి రమేష్ చారి




# ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

కొత్తకోట,సెప్టెంబర్ 17( నమస్తే ఉదయం) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ, జన్మదిన సందర్భంగా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో, బిజెపి పార్లమెంటు ఇంచార్జి డోకూర్ పవన్ కుమార్,బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహబూబ్ నగర్ జిల్లా బిజెపిపార్టీ ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్ నరేంద్ర మోడీ 75వ, జన్మదిన సందర్భంగా భరత్ భూషణ్ 75 వ,సారి ప్రజలకు రక్తదానం శేషారని అభినందించారు.అత్యవసర ప్రణయ పరిస్థితుల్లో రక్తదానం అందిస్తున్న యువకులను ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాజ వర్ధన్ రెడ్డి, మోహన్ కుమార్, శేఖర్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సీతారామ చంద్రస్వామి తిరు కళ్యాణమహోత్సవం

## స్వామివారి కల్యాణంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా టిఫిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య బండి రమేష్ ను శాలువాతో సత్కరించారు. స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏ ఎం సి చైర్మన్ పుష్పరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, గాదె శివ చౌదరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర విమోచక దినోత్సవ వేడుకలు

## అంగరంగ వైభవంగా జరుపుకున్న జనసేన నాయకులు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ జనసేన ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని జన శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని జనసేన తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గం ఇంచార్జ్ లు, గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

## రూ.45 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ పై అదనపు అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పిట్టల బస్తీలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.45 లక్షల నిధులతో పిట్టల బస్తీ వాసుల కోరిక మేరకు బుధవారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పిట్టల బస్తీలో ఎస్టీ నిధుల కింద రూ.90 లక్షల తో పిట్టల బస్తీ వారి కోసం స్మశాన వాటికను, రోడ్లను అదేవిధంగా కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు నిర్మించుట కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టమని అన్నారు. అనంతరం గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న యువత కొరకు జిమ్ ను కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి, జైపాల్, జయమ్మ, బబ్లు, గణేష్, సుధాకర్, కంచి బిక్షపతి, గంగరాజు, కుక్కల రాము, బాగయ్య, రామ గౌడ్, సురేందర్ తదితర్నులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పరిచిన తర్వాత ఎటువంటి విధ్వంసాలు జరిగాయి, అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో ప్రజలకు చెప్పే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసుద్దీన్, శిరీష్ బాబురావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్, జనరల్ సెక్రటరీ షరీఫ్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో పాల్గొన్న పీ వీ నరసింహ రావు పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం జ్ఞాన ప్రకాష్

# ఈ నెల 19న పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవం

## 524 మందికి డిగ్రీలు, 25 మందికి బంగారు పతకాలు, ఇద్దరికి మెరిటోరియస్ టీచర్ అవార్డులు

బుద్వేల్, సెప్టెంబరు 17 (ప్రభాత ఉదయం) : ఈ నెల 19న ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ లోని వ్యవసాయ వర్శిటీ ఆడిటోరియంలో పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం 5వ వార్షిక స్నాతకోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. శరత్ చంద్ర, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ డాక్టర్ ఎం.ఉదయ్కుమార్, ఉన్నతాధికారులు డాక్టర్ ఎం.కిషన్ క మార్, డాక్టర్ పి.జయలక్ష్మి, డార్టర్ కె సతీష్ కుమార్, డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ లతో కలసి వివరాలు వెల్లడించారు. స్నాతకోత్సవానికి తెలం గాణ రాష్ట్ర గవర్నర్, వర్శిటీ చాన్సలర్ జిస్టుదేవ్ వర్మ అధ్యక్షత వహిస్తారన్నారు. గుజరాత్ లోని అనుద్ లో గల జాతీయ డైరీ అభివృద్ధి బోర్డు వే నేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మీనేష్ షా ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసాన్ని అందచేయడం జరుగుతుందన్నారు. ఈ స్నాతకోత్సవంలో 2023 జనవరి 1 నుంచి 2024 డిసెంబరు 31 వరకు పట్టభద్రులైన 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. వీరిలో 16 మంది పీహెచ్డీ పూర్తి చేసిన వారు, 69మంది ఎంవీఎస్సీ పూర్తిచేసిన వారు, 345 మంది బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్, యానిమల్ హస్బెండ్రీ పూర్తి చేసిన వారు, 54 మంది బీటెక్ డైరీ టెక్నాలజీ చదివిన వారు. 40 మంది బ్యాచిలర్ ఆఫ్ పిషరీస్ సైన్స్ చదివిన వారు ఉన్నారన్నారు. వీరితో పాటు వివిధ కోర్సులలో ప్రతిభావంతులైన 25 మందికి బంగారు పతకాలను అందజేస్తామన్నారు. అంతేకాకుండ ఇద్దరు టీచర్లకు మెరిటోరియస్ టీచర్ అవార్డులను బహుకరించనున్నట్లు తెలిపారు



# పశు పోషణ ద్వారా రోజు వారి ఆదాయం, నగరానికి సరిపోయినన్ని పాలు

బుద్వేల్, సెప్టెంబరు 17 (నమస్తే ఉదయం) : హైదరాబాద్ నగరానికి పాలు సరిపోవడం లేదని, పశు పోషణ పట్ల ప్రజలలో అవగాహన ను పెంచి పాల ఉత్పత్తులను ప్రోత్సహిం చడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతి తో మాట్లాడుతూ, కామారెడ్డి డైరీ టెక్నాలజీ కాలేజీ అభివృద్ధికి దొడ్ల డైరీ యాజమాన్యం రూ.4కోట్లను కేటాయించి పనులు చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ లో బాగంగా ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న క్రిష్ణారెడ్డి కామారెడ్డి డైరీ టెక్నాలజీ కాలేజీలో చదువుకున్నందున ఆయన ఆ కళాశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. వ్యవసాయం తర్వాత పశుపోషణ ద్వారా రైతులకు, ప్రజలు రోజు వారి ఆదాయం వస్తుందని, పశు పోషణ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. కాలనీల ప్రజలు, రైతులు, యువ వ్యవసాయ దారులు పశుపోషణ గురించి తమ వద్దకు వచ్చి అవగాహన కల్పించాలని కోరితే వారికి పశుపోషణ లో ఉండే లాభాలను వివరించి అవగాహన కల్పించాలని కోరితే వారికి పశు పోషణ లో ఉండే లాభ ప్రోత్సహిం చడం జరుగుతుందన్నారు.

# కూకట్ పల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తున్నారు

### కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు




కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి అసెంబ్లీ భాజపా కార్యాలయం వద్ద కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు ఎన్.సూర్యప్రకాష్ జాతీయ జెండాను ఎగురవేసి అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదనీ, నాటి కేంద్ర హెూంశాఖ మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణాకు విముక్తి కలిగిందన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సూర్యారావు, రాజేశ్వరరావు, దేశబత్తుల సుధరవి, బిజెపి నాయకులు మల్లేష్, వినోద్, పవన్, రమేష్, సూరిబాబు, సీతారాం, శేఖర్, గోపి, సూరిబాబు, శేఖర్, శీను, ప్రేమ్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



ఖైరతాబాద్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం) జలమండలిలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్స్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోషాలకు ఆర్థిక సహాయం



కొత్తకోట,సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా కొత్తకోట మండలం లోని కానాయపల్లి గ్రామ శివారులో గుంపుగట్టు దగ్గర ఉన్న దాసోహం కోసలేంద్రస్య పంచవటి గోశాలకు శ్రీ విశ్వకర్మ గాయత్రీ ఆశ్రమం (ట్రస్ట్), వనపర్తి జి ల్లా దాసోహం కోసలేంద్రస్య పంచవటి గోశాలలోని గోవులకు, నీరు అందించడానికి బోర్ మోటార్, విద్యుత్ దీపాలు అవసరమైన పవర్ సప్లై కనెక్షన్, విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు, ఆర్థిక సహాయమును, దాసోహం కోసలేంద్రస్య పంచవటి గోశాల వ్యవస్థాపకులు శ్రీకాంతా చార్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీ అరుణ్‌కుమార్ స్వామి, హయగ్రీవాచార్యులు,ఆశ్రమం ప్రధాన కార్యదర్శులు వి.ఆంజనే యులు ఆచారి, వెంకట ప్రసాద్,టిన్. ప్రవీణ్ కుమార్, విశ్వేశ్వర్, వెంకటేష్, డి.భరత్ కుమార్, సురేష్, మన్నెం కొండ, శ్రీనివాసచారి, డి. పరశురామ్, లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.


ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా రక్తదానం చేస్తున్న వారిని అభినందిస్తున్న రవికుమార్

# దేశం గర్వించదగ్గ వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ

## శేరిలింగంపల్లి బిజెపి కాంటెస్టెండ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 17, (నమస్తే ఉదయం) దేశం గర్వించదగ్గ వ్యక్తి భారతమాత ముద్దు బిడ్డ ప్రధాని నరేంద్ర మోదీ అన్ని శేరిలింగంపల్లి బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం రవి కుమార్ యాదవ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన సందర్భంగా అఖిల్ భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ భారతదేశాన్ని ప్రపంచం దేశాలలో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. ప్రధాని జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం అంటే మరో ప్రాణాన్ని కాపడడమేఅన్నారు. రోడ్డు ప్రమాదాలు సమయంలో క్షతగాత్రులకు రక్తం అందక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం చేయడం వలన అలాంటి వారిని రక్షించవచ్చు అన్నారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం శిభిరానికి మంచి స్పందన లభించడంతో ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,అభిషేక్, సుమన్, ఆదేశ్, అభిషేక్, విశాల్, సుభాష్, విమల్ , రాహుల్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాంచన్ దొర నీ కాల్మొక్తా అన్న మట్టి మనుషులచే బంధూకులు పట్టించిన చరిత్ర తెలంగాణా సాయుధ రైతాంగా పోరాటంది

### చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను నిలదీయండి

### సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ పిలుపు

జనగామ, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) : వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరులను తలచుకుంటూ సెప్టెంబర్ 1నుండి 17వరకు జనగామ జిల్లాలో ఉత్సవాల ముగింపు సభ నిర్వహించ డం జరిగిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నిలదీయాలని సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ పిలుపునిచ్చారు.బుధవారం సిపిఎం పార్టీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ.బేబీకి పట్టణంలోని కళ్లెం కమాన్ వద్ద పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ నుండి బతుకమ్మ, కోలాటం ఆటలతో మరియు డప్పు కళాకారుల కోలాహలం మధ్య పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రెస్టన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ జాతీయ కార్యదర్శి ఏం.ఎ.బేబీ ఓపెన్ జీప్ లో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఏం.ఎ.బేబీ పాల్గొని మాట్లాడుతూ 1871 ఫ్రాన్స్ లో పారిస్ కమ్యూన్ ఉద్యమంలో కార్మికులు తమ హక్కుల కోసం 70 రోజుల పాటు పోరాటం చేస్తే తెలంగాణలో 1946 - 51 వరకు అంటే 5సంవత్సరాలు నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 3వేల గ్రామాలు పాల్గొన్నాయని ఈ సందర్భంగా 10లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల మంది కార్యకర్తలు చనిపోయారు. ఈ పోరాట ఫలితంగా భూ సంస్కరణల చట్టం తెలంగాణలో అమలుకు వచ్చిందన్నారు. 1957లో కేరళలో భూసంస్కరణ చట్టం కోసం ఉద్యమం ముందుకు వచ్చింది. చరిత్రలో పారిస్ కమ్యూన్ కంటే తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం చాలా గొప్పదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులతో సమానంగా మహిళలు పాల్గొన్నారని ఒక వెయ్యి మంది మహిళలు సైన్యంగా ఏర్పడి శిక్షణ తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిట్యాల చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి మనకు అర్థం అవుతుందని, ఈ పోరాట స్ఫూర్తితో దేశంలో దున్నే వానికి భూమి అనే నినాదం ముందుకు వచ్చిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణలో విమోచన పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర తెలియని బీజేపీ, ఆర్ఎస్ఎస్ సాయుధ పోరాటాన్ని హిందూ - ముస్లిం పోరాటంగా చూపించే ప్రయత్నం చేస్తుందని, గాడ్సే 6నెలలకు ముందే సావర్కర్ వద్ద ఆశీర్వాదం పొంది గాంధీజీని హత్య చేయడం జరిగిందని, దీన్ని కూడా వక్రీకరించిందని చరిత్ర ఎరిగిన సాక్ష్యం అని వివరించారు. దేశంలో బీజేపీ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించా రు. 1947లో బ్రిటిష్ నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వం తెలంగాణలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సందర్భంలో పటేల్ ఆధ్వర్యంలో రజాకార్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించి ప్రజలను అణిచి వేయాలని చూసిందన్నారు. మోడీ పార్లమెంట్ లో మైనింగ్ చట్టాలు అంబానికి, ఆదానికి అనుకూలంగా చేస్తూ గనులను కట్టబెడుతు న్నారు. మోడీ, అమితాషా, మోహన్ భగవత్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025 చివరిలో మరియు 2026 మొదట్లో బీహార్, తమిళనాడు, బెంగాల్, అస్సాం రాష్ట్ర లలో ఎన్నికలు రాబోతున్నా యని దేశంలో సిపిఎం, సీపీఐ, సిపిఐఎం ఎల్ మాత్రమే 4లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి విట్టల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బూడిది గోపి, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమన్న, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, భూక్యా చందు, మునిగేల రమేష్, కొడెపాక రమేష్, బెల్లంకొండ వెంకటేష్, మహమ్మద్ అజారోద్దీన్, చిట్యాల సోమన్న, మహమ్మద్ షబానా, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, మాచర్ల సారయ్య, సాధం రమేష్, ఇంటి వెంకట్ రెడ్డి, గుండెబోయిన రాజు, పాండ్యాల ఆంజనేయులు, ప్రజ్ఞాపురం నర్సింహులు, తూటి దేవదానం, ధర్మబిక్షం, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, బోట్ల శ్రావణ్, మంగ బీరయ్య, కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, పందిల్ల కల్యాణి, పాముకుంట్ల చందు, పాము శ్రీకాంత్, బూడిది ప్రశాంత్, పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ దస్తగీర్, గురిజాల లక్ష్మీర్సింహా రెడ్డి, పంపర మల్లేశం, రామావత్ మీట్య, ఆఫీస్ కార్యదర్శి సౌందర్య, ప్రజాసంఘాల నాయకులు పొదల లవ కుమార్, దాసగాని, సుమ, అజ్మీర సురేష్, దూసరి నాగరాజు, మోకు విప్లవ్, మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మాదార్, బాసూపాక విష్ణు, గుండెల్లి రాజు దండబోయిన సికెందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.






ప్రజాపాలన వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య, ఇతర అధికారులు

## జనగామలో ఘనంగా జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

### ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య

### స్వాగతం పలికిన ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బెన్న లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్

### జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్తూపనికి నివాళులు

జనగామ, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్ లో బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా విచ్చేయగా,ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం, పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట, ముఖ్య అతిధి తో పాటు ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ,రాజా మహేంద్ర నాయక్, జడ్పీ సీఈఓ మాధురి షా, ఆర్డీవో అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు.వేడుకల అనంతరం...సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని.స్వచ్ఛతా హి సేవ 2025 లో భాగంగా,కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య,ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీ ఫోటో లు దిగి స్వచ్ఛతాయే మన నినాదం... ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ పండరి చెతన్ కుమార్, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్,సీఐ దామోదర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన వేదికపై ఉద్రిక్తత వాతావరణం

### తనను స్టేజ్ పై పిలువలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రంథాలయ చైర్మన్



గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17( నమస్తే ఉదయం)తెలంగాణ ప్రజపాలన దినోత్సవ సందర్భంగా బుధవారం జోగుళాంబ జిల్లా కలెక్టరేట్ లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వేదిక పైకి తనను పిలువలేదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు వేదిక పైన వున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, ఢిల్లీ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డితో పాటు, జిల్లా అధికారులతో వాగ్వాదానికి దిగడంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. దీంతో కొంత గందరగోళ వాతావరణం ఏర్పడింది. వివరాలోకి వెళ్లితే బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి పతాకావిష్కరణ చేయగా అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. సభా వేదిక పైకి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీల్లి శ్రీనివాస్ ను ఆహ్వానించకుండా అవమానించారంటూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆరోపించారు. గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ వేధికపైకి ఆహ్వానించి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను అహ్వానించకపోవడంతో కావాలని అవమానించడం సరైనది కాదంటూ జిల్లా అధికారులతో, ముఖ్య అతిధితో ఆయన వాగ్వాదానికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై నీల్లి శ్రీనివాస్ ను పక్కకు లాకెళ్లారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

### ప్రోటోకాల్ పాటించకుండా అవమానించారు: జిల్లా గ్రంథాలయ చైర్మన్

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీల్లి శ్రీనివాస్, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప మాట్లాడుతూ... స్వాతంత్ర వచ్చిన నేటికీ నడిగడ్డలో ఉండే కొందరు నాయకులు బిసిలపై వివక్షత చూపిస్తున్నారని విమర్శించారు. అధికారులకు కూడ అదే కోవలో ఉన్నట్లు ఆరోపించారు. జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో బీసీ ప్రజాప్రతినిధులను అవమానించే విధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించేందుకు వెళ్లిన మమ్నల్ని గద్వాల ఎమ్మెల్యే దూషించడం ఎంతవరకు సమంజషం అని వారు ప్రశ్నించారు.. స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు అయిన కూడా నడిగడ్డలో బీసీలు బానిసలుగా బతకాల్సి వస్తుందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకోసం పని చేస్తున్నా మమ్మల్ని అదిష్టానం గుర్తించి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించిందని, దొడ్డిదారిన కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారు మమ్మల్ని అగౌరవపరుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( నమస్తే ఉదయం)వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేవరకద్ర నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారంవనపర్తి జిల్లా కలెక్టరేట్ లో కొత్తకోట టౌన్, మండలం మదనపురం మండలాల సమీక్ష సమావేశంలో కలెక్టర్ తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో కొత్తకోట టౌన్ మండలం, మదనపురం మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు చదరంగం బోర్డులు పంపిణీ


కేటిదొడ్డి, సెప్టెంబర్17 (నమస్తే ఉదయం)చెస్ ద్వారా రాష్ట్రంలోని ప్రతిభ కల్గిన నిరుపేద విద్యార్థులకు అండగా నిలువాలన్న సదుద్దేశంతో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో బుధవారం కేటిదొడ్డి మండలం పరిధిలోని అన్నీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 160 చదరంగం బోర్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం ప్రతినిధి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ చెస్ ద్వారా రాష్ట్రంలోని ప్రతిభ కల్గిన నిరుపేద విద్యార్థులకు అండగా నిలువాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు కావాల్సిన ఆలోచన, శక్తి సామర్థ్యాలను చెస్ ద్వారా అలవరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా చెస్ బోర్డులను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వహన్మంతు, కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వర రావు , హెచ్ఎం రవిబాబు. ప్రతాపరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీపాదరెడ్డి, ఎం.వి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హనిమిరెడ్డి, సభ్యులు యుగేందర్ గౌడ్, కిరణ్ కుమార్, రమేష్, జయన్న , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తకోట పట్టణ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే జిఎంఆర్



కొత్తకోట, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళు_న్నామని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 20 లక్షల నిధులతో 13వ వార్డ్ మెయిన్ రోడ్డు పక్కన సైడ్ డ్రైన్ (డ్రైనేజీ) నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేపట్టారు.అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద శ్రీ.శ్రీ.శ్రీ. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన జయంతోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువతి ఆత్మహత్య



కేటిదొడ్డి, సెప్టెంబర్17 ( నమస్తే ఉదయం) ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కేటిదొడ్డి మండలంలోని ఉమిత్యాల తండా గ్రామంలో జరిగింది. కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన కథనం మేరకు..గ్రామానికి చెందిన దేవమ్మ కుమార్తె ఈరమ్మ(19) మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. కాగా నాలుగు నెలల క్రితం మద్దెలబండకు చెందిన ఓ వ్యక్తితో ఈరమ్మకు వివాహం నిశ్చయమైందని, వారిద్దరూ పోన్ లో తరుచూ మాట్లాడేవారని మృతురాలి తల్లి దేవమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.శ్రీనివాసులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహానికి బుధవారం సాయంత్రం తండాలో అంత్యక్రియలు నిర్వహించారు.


# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %డ% ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తల్లి,తెలంగాణ అమర వీరుల చిత్ర పటానికి పూలమాలలు వేశారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా 2024 జూలై 14న ప్రారంభించామని తెలిపారు. పదేళ్ల తరువాత మళ్లీ ప్రజల చేతిలోకి రేషన్ కార్డులు చేరడంతో రేషన్ షాపుల వద్ద ఉత్సాహం నెలకొన్నదని అన్నారు. పేదల ఆహార భద్రతకు భరోసాగా నిలిచిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ఫూర్తితో ఉగాది పండుగ నుంచే ప్రభుత్వం సన్నబియ్యం ఉచిత పంపిణీని ప్రారంభించిందని వివరించారు. జిల్లాలో ఈ సంవత్సరం 1,81,352 రేషన్ కార్డుదారులకు 4 వేల 58 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించామని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి,48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. 2024-25 యాసంగి సీజనులో జిల్లాలో ఏర్పాటు చేసిన 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 14,987 మంది రైతుల నుండి 95,378 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి,221 కోట్ల 27 లక్షల రూపాయలు చెల్లించామని వివరించారు. సన్న రకం వరికి క్వింటాల్‌కు ₹500 బోనస్ కింద జిల్లాలో 88,698 మెట్రిక్ టన్నుల వరికి 44 కోట్ల 34 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో 9,96,562 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించగా,ప్రభుత్వం 25 కోట్ల 93 లక్షల 41 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చిందని తెలిపారు.మహాలక్ష్మీ పథకం ద్వారా 95,434 కుటుంబాలకు ₹500కే గ్యాస్ సిలిండర్ అందించి 8 కోట్ల 2 లక్షల 57 వేల రూపాయలు సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు.రైతు రుణమాఫీ పథకంతో 58,113 మంది రైతుల పంట రుణాలను 513 కోట్ల 99 లక్షల రూపాయలు మాఫీ చేయడం ద్వారా రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

12,000 రూపాయిలు సాయం అందిస్తూ,2025-26 వానాకాలం సీజనులో జిల్లాలో 1,69,299 మంది రైతుల ఖాతాల్లో 268 కోట్ల 84 లక్షల రూపాయలు జమ చేశామని తెలిపారు. ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడంతో జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్లు 78 లక్షల 38 వేల మహిళలు ప్రయోజనం పొందారని,దీనివల్ల వారికి 82 కోట్లు 47 లక్షల 89 వేల రూపాయల లబ్ధి చేకూరిందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తూ జిల్లాలో 59,505 పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించామనీ,దీని కోసం సంవత్సరానికి 42 కోట్ల 80 లక్షల రూపాయలను సబ్సిడీగా చెల్లిస్తున్నామని తెలిపారు.తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి,దీని కోసం 22 వేల 500 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 6,768 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా 1,446 గృహాలు 14 కోట్లు 46 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. అదనంగా 687 డబుల్ బెడ్ ఇళ్లు 42 కోట్ల వ్యయంతో నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని వివరించారు.వైద్యరంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం విస్తృతంగా కృషి చేస్తోందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరోగ్యరంగంపై 16 వేల 521 కోట్ల రూపాయల వ్యయం చేశామని చెప్పారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హనుమంతు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,ఆర్.డి.ఓ. అలివేలు,ఏ. ఓ. భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న ఏపీ జితేందర్ రెడ్డి

## తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయం

# తెలంగాణ విమోచన దినోత్సవాలు



రాజేంద్రనగర్ ఏ ఆర్ ఐ గేటు వద్ద గల ధర్నా చౌక్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్



హైదర్ గూడ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట జెండా ఎగురవేసిన టీ టీ డీ పీ రాష్ట్ర నాయకులు మ్యాడమ్ రామేశ్వర్ రావు, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, కొండమీది హరినాథ్ తదితరులు

### పంతంగి రాజ్ భూపాల్ గౌడ్



వ్యవసాయ విశ్వవిద్యాలయం లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్

బుద్వేల్, సెప్టెంబర్17(నమస్తే ఉదయం) : తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయం తెలంగాణ విమోచన దినోత్సవం అని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్ ఆధ్వర్యం లో బుధవారం హైదర్ గూడ బస్తీ కూడలి, సర్దార్ వల్లభాయి పటేల్ చౌరస్తాలో జరిగిన తెలం గాణ విమోచన దినోత్సవాలలో ఆయన స్థానిక కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ మల్లారెడ్డి కాడెం సుదాకర్. ఎం.కొమురయ్య, షాబాద విజయ్ కుమార్. రాచూరి రాజశేఖర్, డి.సత్యనారాయణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

హైదర్ గూడ చౌరస్తాలో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, తదితరులు



రాజేంద్రనగర్ లో జాతీయ జెండాను ఎగురవేసి నమస్కరిస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, జి బాబు రావు తదితరులు



## ఘనంగా భగవాన్ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం వేడుకలు

జనగామ, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేశ్ కుమార్ , జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెన్షా లోమ్ లు భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని అధికారులు, సంఘనాయకులతో సభకు జ్యోతిప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విశ్వకర్మ దైవిక శిల్పి అని, దేవతల కోసం ఆయుధాలు, నగరాలు, రధాలను సృష్టించిన సృజనాత్మకత వ్యక్తి అని ,చేతి వృత్తుల ప్రాచుర్యంలోకి తేవాలని, శ్రేయస్సు కోసం పనిముట్లు,యంత్రాలు తయారు చేసి కళాకారుల ప్రాముఖ్యత గుర్తించేందుకు పాటుబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పి సి.ఇ.ఒ మాధురీ షా , డి.సి.పి రాజమహేంద్ర నాయక్ , ఎ.ఎస్.పి పందేరి చేతన్ కుమార్, జిల్లా విశ్వబ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షులు రామేశ్వరచారి , రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కుల మహిళాసంఘం ఉపాధ్యక్షులు గంగాభవాని , జనగామ పట్టణ వడ్రంగి సంఘం అధ్యక్షులు సాంబయ్య, జనగామ పట్టణ కార్పెంటర్స్ సంఘం ఉపాధ్యకులు సిద్ధిరాములు, జిల్లా ఎ.ఎం.సి చైర్మన్ శివరాజ్ యాదవ్ , జిల్లా గౌడసంఘం (కే.జి.కే.ఎస్) ప్రధాన కార్యదర్శి బాల్ద్ వెంకటమల్లయ్య , జిల్లాకురుమ సంఘం ప్రధానకార్యదర్శి జాయమల్లేశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు ఎద్నూరి మదార్, రాష్ట్ర వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రిదుర్గయ్య , జిల్లా దిశాకమిటి మెంబర్ బి. శ్రీనివాస్ , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహారావు , రవీందర్ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



భగవాన్ విరాట్ విశ్వకర్మకు నివాళులర్పిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లయ్య జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, విశ్వకర్మ కుల సంఘ సభ్యులు

## శక్తివంతమైన కుటుంబ నిర్మాణానికి ఆరోగ్యమే ముఖ్యం

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 ( నమస్తే ఉదయం) మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబ నిర్మాణానికి కీలకమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వస్థ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 'స్వస్థ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఈ అభియాన్ ద్వారా మహిళల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, పోషకాహారంపై శ్రద్ధ చూపించడం, కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్యవంతమైన మహిళ అంటే ఆరోగ్యవంతమైన కుటుంబం, అదే బలమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సదుపాయాలను



సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కె.సిద్దప్ప మాట్లాడుతూ.. జిల్లా ఆసుపత్రి , ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్లలో లలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు మహిళల గురించి ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ శిబిరాలలో ప్రసూతి వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, నేత్ర వైద్య నిపుణులు, చెవి, ముక్కు, వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, చర్మ వైద్య నిపుణులు, మానసిక వైద్య నిపుణులు మొదలగువారు వివిధ రకాల వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాలలో మహిళలకు రక్త పోటు చెక్ చేయడం, షుగర్ టెస్ట్, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత పరీక్షలు నిర్వహించడం, టీబీ పరీక్షలు, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించడం, కిశోర బాలికలకు మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, గర్భిణీ స్త్రీలకు చెక్ అప్ చేయడము, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడము, కిశోర బాలికలకు, మహిళలకు రుతుస్రావ పరిశుభ్రత, పోషకాహారం పై కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా టీబీ ( క్షయ) రోగులకు నిక్షయ్ మిత్ర నమోదు చేయడం, అబా రిజిస్ట్రేషన్ చేయడం, రక్తదాన శిబిరాలు, నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు అందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ బి.ఇందిరా, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్. హేమలత, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రాణి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ అభినేష్, డాక్టర్ ఉదయ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంధ్యా కిరణ్ మై, డాక్టర్ రాజు, డాక్టర్ ప్రసూనా రాణి, డాక్టర్ తస్వీర్ రిజ్వానా, డాక్టర్ మాధుర్య, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ చైతన్య, మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్, రామాంజనేయులు, సాదిక్, వినీత్, రత్నమయ్య, సాయికుమార్, భారతమ్మ, షేక్ అమ్మ, సువర్ణ, అర్బన్ సెంటర్ల ఆశలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండ

### శేరి సతీష్ రెడ్డి చొరవతో అనారోగ్యంతో ఉన్న మహిళకు ఆర్థిక సహాయం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం) నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్చార్జి శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ వాస్తవ్యులు నడింపల్లి కనకదుర్గ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక స్తోమత లేని కనకదుర్గ భర్త ఎన్.సత్యనారాయణ రాజు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ని ఆశ్రయించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ. 57,500 లను మంజూరు చేసింది. ఈ చెక్ ను శేరి సతీష్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి సహాయానికి, ప్రభుత్వానికి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, రేష్మ, రాజు, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.







## విశ్వం నిర్మాణాలను చేపట్టడంలో విశ్వకర్మలది కీలకపాత్ర


మొయినాబాద్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం) విశ్వం నిర్మాణాలను చేపట్టడంలో ముఖ్యపాత్ర విశ్వకర్మల దేనిని తెలంగాణ తిరుపతిగా పేరందుతున్న చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్ అన్నారు. బుధవారం మొయినాబాద్ శివాలయ పరిధిలో విశ్వకర్ మ జయంతిని పురస్కరించుకొని ఆయన పూజలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మండల శాఖ అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ సభాధ్యక్షులు నరసింహ చారి ఏర్పాటు చేసిన యజ్ఞ పూజలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పనిలో విశ్వకర్మల ముందు ఉంటారని గుర్తు చేశారు. దేవాను దేవతలకు సైతం కిరిటాలు తయారు చేయడంలో వాళ్లే ప్రధాన పాత్రకులని తెలిపారు ఇల్లు నిర్మాణం గానీ చెకుడేమల్గానే విమానాలు గాని ప్రతి ఇంజనీరింగ్ పనిలో వాళ్లదే ప్రధాన పాత్ర అని కొనియాడారు ఇలాంటి కార్యక్రమాలు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పూజలు చేయడం సంఘసేవలో పాల్గొనడం ప్రధాన పాత్ర పోషిస్తున్నరని గుర్తు చేశారు ఈ కార్యక్రమానికి మాజీ డిఎస్పి రాములు ,స్థానిక నాయకులు షాబా దర్శన్, వెంకటరెడ్డి, రాంరెడ్డి, మోహన్ గౌడ్ ,రాజేష్ ,మాజీ సంఘ అధ్యక్షుడు కృష్ణమాచార్య, సంఘం నాయకులు పాల్గొని పూజతోపాటు యజ్ఞాన్ని పూర్తి చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు.





## బుద్వేల్ గ్రామంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ లో విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు మల్లేష్ చారి, రాఘవేంద్ర చారి ల ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు వై శ్రీధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోనిమల్లేష్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు పసుపుల ముదిరాజు , బిజెపి ఓబీసీ మార్చ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ ముదిరాజ్ , బిజెపి నాయకులు బండారి బాలకృష్ణ , ఎల్ వెంకటేష్ , సరిత రెడ్డి , రమాదేవి,లావణ్య , సుధాకర్ రెడ్డి , శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 17 (నమస్తే ఉదయం)మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఈరోజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. మౌలాలి డివిజన్‌కు చెందిన సుకన్యకు రూ. 60,000, జనార్దన్‌కు రూ. 45,000 మరియు నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన దివ్యకు రూ. 21,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, జేఏసీ వెంకన్న, అమినుద్దీన్, జీకే హనుమంతరావు, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వంశీ ముదిరాజ్, ఉస్మాన్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, మహేష్, దినేష్, సుధీర్, సుమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించినప్పుడే ప్రగతి

మొయినాబాద్, సెప్టెంబర్ 17(నమస్తే ఉదయం) పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు లభించినప్పుడే ప్రాంతాల్లో జిల్లాలు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని మాజీ డిఎస్పి రాములు అన్నారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం పురస్కరించుకొని హిమాయత్ నగర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 108 సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... కులాలకు మతాలకు చిన్న పెద్ద తేడా లేకుండా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న 108 సిబ్బందిని ప్రశంసించారు ఇటీవల మొయినాబాద్ సిబ్బందికి రాష్ట్రస్థాయి అవార్డులు రావడం వారి పనితనానికి నాంది అని గుర్తు చేశారు యువకులు యువకులు పార్టీలను పక్కకు పెట్టి గ్రామాభివృద్ధికి సహకరించుకోవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు గ్రామంలో పారిశుద్ధం మొక్కలు వీధి దీపాలు అంటరానితనాన్ని రూపుమాపి అభివృద్ధి బాటలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కట్టమీద సినిమా నాయకులు పి శ్రీధర్, శ్రీకాంత్, షాబాద్ దర్శన్, ప్రకాష్, మహేష్ ,యువరాజ్, రాకేష్, సందీప్ రాజ్ కుమార్ పాల్గొని 108 సిబ్బందిని పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733